క్లుప్తంగా

శాకంబరిగా కన్యకాపరమేశ్వరి



శాకంబరిగా దర్శనమిస్తున్న కన్యకాపరమేశ్వరి అమ్మవారు

సాలూరు: పట్టణంలో వాసవి కన్యకాపర మేశ్వరి ఆలయంలో అమ్మవారు మంగళ వారం శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శ నమిచ్చారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని శాకంబరి అలంకరణ చేయడంలో వాసవీ మహిళా సంఘం సభ్యులు సహకరిం చారు. పూజల్లో పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు



సంతతోట జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు

బలిజిపేట: మండలంలోని వెంగాపురం సంత తోట జంక్షన్ వద్ద పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్సై ప్రశాంత్‌కుమార్ తెలిపారు. దొంగత నాలు, ప్రమాదాలను నియంత్రించేందుకు పార్వతీపురం ఏఎస్పీ ఆదేశాల మేరకు రూరల్ సర్కిల్ సీఐ స్వామినాయుడు పర్యవేక్షణలో బలిజిపేట గ్రామ పెద్దల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్ర మంలో ఎస్సై ప్రశాంత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

క్లాప్ ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి



కమిషనర్ రామప్పలనాయుడికి వినతిపత్రం అందిస్తున్న డ్రైవర్లు

పార్వతీపురం: పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలోని క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వ ర్యంలో మున్సిపల్ కమిషనర్ రామ అప్పల నాయుడికి మంగళవారం వినతిపత్రం అందజే శారు. రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేత నాలు ఇవ్వాలని, కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సమస్యలను పరిష్కరించి పీఎఫ్ స్లిప్‌లను ఇవ్వాలని, మెకానికల్ ఖర్చులు రెగ్యులర్‌గా ఇవ్వాలని కోరారు. వినతిపత్రాన్ని అందించిన వారిలో సీఐటీయూ నాయకులు రమణారావు, పాకల సన్యాసిరావు, డ్రైవర్లు తదితరు లున్నారు.

అంగన్వాడీల మానవహారం



ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

పార్వతీపురం: తమ సమస్యలు పరిష్కరిం చాలని కోరతూ అంగన్వాడీ కార్యకర్తలు, హెల ్పర్‌లు, మినీ అంగన్‌వాడీ వర్కర్లు మంగళ వారం ర్యాలీ, మానవహారం నిర్వహించారు. 36 గంటల దీక్షలో భాగంగా సోమవారం ప్రారంభించిన దీక్షను మంగళవారం విరమించి కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాన్ని అందించారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, రాష్ట్రప్ర భుత్వం అందజేస్తున్న సంక్షేమపథకాలు తమకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఉమామహేశ్వరి, సరళ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సీతంపేట: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో మిగులు సీట్లలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్టు ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యా ర్థులు ఈనెల 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆగస్ట్ 1న సర్టిఫికెట్ల పరిశీలన, 3న కౌన్సిలింగ్ ఉంటుం దని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7569062449, 9948582309కు ఫోన్ చేయాలని కోరారు.

కదం తొక్కిన వలంటీర్లు



వైఎస్సార్ మార్గ్ వద్ద నిరసన తెలుపుతున్న వలంటీర్లు

- పవన్ కల్యాణ్ ఫొటోకు చెప్పుదెబ్బలు
- బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్
- జిల్లాలో ఎక్కడికక్కడ నిరసనలు

పార్వతీపురంటౌన్: జనసేన అధినేత పవన్ కల్యాణ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి.. నిస్వార్థం గా ప్రజలకు సేవలు అందిస్తున్న మాపై కారుకూత లు కూస్తే సహించేది లేదు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజల మధ్యనే ఉండి సేవలు అందించాం. ఇవన్నీ మరచిపోతే ఎలా? సినిమా డైలాగులు చెబితే ప్రజలు నమ్మరు' అని వలంటీర్లు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పై మండిపడ్డారు. ఈ నెల 9వ తేదీ రాత్రి ఏలూరులో జరిగిన సభలో పవన్‌కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గ్రామ, వార్డు వలంటీర్లు కదం తొక్కారు. వైఎస్సార్ మార్గ్ వద్ద ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద వలంటీర్లు నిరసన చేపట్టారు. ముందుగా పవన్ కల్యాణ్ డౌన్ డౌన్ అంటూ పట్టణంలో రాస్తోరోకో, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలను ప్రజల ముంగిటకు చేరవేస్తున్న వలంటీర్లపై పవన్ కల్యాణ్ ఆరోపణలు చేయడం సమంజసం కాద న్నారు. వలంటీర్లకు బేషరతుగా క్షమాపణలు చెప్పా లని డిమాండ్ చేశారు.

పవన్ వ్యాఖ్యలపై నిరసన వెల్లువ

సాలూరు: ప్రభుత్వ ఆదేశాలతో ప్రజా సేవకు అంకిత మైన వలంటీర్లపై జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై నిరసన వెల్లువెత్తిం ది. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి సేవలందించిన తమపై పవన్ వ్యాఖ్యలు ఎం త వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. పవన్ వ్యాఖ్యలపై వలంటీర్లు ఆయా సచివాలయాల నుం చి మంగళవారం నిరసన ర్యాలీలు చేపట్టారు. శివాజి బొమ్మ జంక్షన్ వరకు ర్యాలీ జరిగింది. అక్కడ మానవహారం నిర్వహించారు. పవన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పవన్ వలంటీర్లకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం పవన్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమం లో వలంటీర్లతో పాటు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జర్జాపు దీప్తి, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనా యుడు, జేఏసీ కన్వీనర్ గిరి రఘు, కౌన్సిలర్లు, నాయ కులు పాల్గొన్నారు. మండలంలో పెదపధం సచివా లయ పరిధిలో పవన్‌కు వ్యతిరేకంగా వలంటీర్లు బాగువలసలో ర్యాలీ చేశారు. పవన్ చిత్రపటాలను దహనం చేశారు. జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి, వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ పాల్గొన్నారు.



మక్కువ : పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వలంటీర్లు

వలంటీర్ల రాస్తారోకో

మక్కువ: స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద వలం టీర్లు మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. స్థానిక సచివాలయం నుండి, మక్కువ ప్రధాన రహదారి వరకు ర్యాలీగా చేరుకొని, ప్లకార్డులు చేత పట్టుకొని పవన్‌కల్యాణ్ డౌన్‌డౌన్ అంటూ నినా దాలు చేశారు. వలంటీర్లు పట్ల పవన్‌కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, పవన్‌కల్యాణ్ దిష్టి బొమ్మను దహనం చేశారు.

సీతానగరం మండల కేంద్రంలో మానవహారం

సీతానగరం: నిరంతరం కష్టపడి పనిచేస్తూ రాష్ట్రం లోని ప్రజలందరికీ సేవలు అందిస్తున్న వలంటీ ర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలని సీతాన గరం మండల వలంటీర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని 21గ్రామ సచివాలయాల వలంటీర్లు పెద్ద ఎత్తున తరలివచ్చి స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం హనుమాన్ కూడలి వద్ద నిరసనతో పాటు మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ప్రభుత్వ పరిపాలనలో వలంటీర్లు కీలక పాత్ర వహిస్తున్నా రని, అటువంటి తమపై పవన్ కల్యాణ్ మాట్లాడిన తీరును సరికాదని ఖండించారు. రాష్ట్రంలోని వలం టీర్లు అందరికీ పవన్ కల్యాణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం పవన్ కల్యాణ్‌కు సరైన పద్ధతి కాదని, నిజాలు తెలుసుకుని మాట్లాడితే అందరికీ బాగుం టుందని హితవు పలికారు. వలంటీర్ల ఆత్మాభిమా నాన్ని కించపరిచేలా మరోసారి మాట్లాడితే బాగుం డదని హెచ్చరించారు. నిరసన సందర్భంగా ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎస్సై నీలకంఠం ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దగ్గ రుండి పర్యవేక్షించి ఐదు నిమిషాల తరువాత మాన వహారాన్ని విరమింప జేశారు. రెండు వందల మం ది వలంటీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.



పవన్ ఫొటోను చెప్పుతో కొడుతున్న వలంటీర్లు



సాలూరు: బాగువలసలో పవన్‌కల్యాణ్ చిత్రపటాలను దహనం చేస్తున్న వలంటీర్లు



సాలూరు: పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మతో ర్యాలీ చేస్తున్న వలంటీర్లు



రాష్ట్ర రహదారిపై రాస్తారోకో చేస్తున్న మహిళా వలంటీర్లు

అవసరాలు తీర్చేందుకే జగనన్న సురక్ష



పెదపెంకిలో లబ్ధిదారుకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

- ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట: ప్రజల అవసరాలకు చెందిన 11రకాల ధ్రువీకరణ పత్రాలను జగనన్న సురక్ష పథకం ద్వారా ఉచితంగా, వేగంగా అందించి సేవలను చేరు వచేయడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఈ పథకం ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. మండలంలోని పెదపెంకి సచివాల యం పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు తగిన ధ్రువీకరణ పత్రాలు, సంక్షేమ పథకాలు వర్తించేం దుకు అవసరమైన పత్రాలను ముందుగా వలంటీర్లు ఇంటింటికీ తిరిగి గుర్తించి కావాల్సిన ముఖ్య సేవ లకు సంబంధించి తక్షణమే, ఉచితంగా పరిష్కారం జరిగేలా జగనన్న సురక్ష పథకం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజలు కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వలంటీర్లే ఇంటింటికి వచ్చి మీ సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ఈ పథకంతో సేవలు మరింత సులువుగా, పైసా ఖర్చు లేకుండా, ఎటువంటి శ్రమ పడకుండా, ఎంతో కాలం నుంచి పరిష్కారానికి నోచుకోని సమస్యలకు పరిష్కారం దొరికే విధంగా అడుగులు పడుతున్నాయన్నారు. ప్రజలు ఈ కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.పాపారావు, తహ సీల్దార్ అప్పలరాజు, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎం పీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు వి.సాయిరాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, మండల సచివాలయ కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు శ్రీరాములునాయుడు, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు గం గయ్య, జి.జగన్, శ్రీనివాసరావు, సీహెచ్.సత్యం నాయుడు, సర్పంచ్‌లు సుందరరావు, ఆర్.శ్రీనివాస రావు, ఎంపీటీసీలు జి.మురళి, రామకృష్ణనాయుడు, జి.సత్యంనాయుడు, జాన్, నాయకులు, కార్యకర్త లు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పార్వతీపురం టౌన్: సమావేశంలో మాట్లాడు తున్న ఎమ్మెల్యే జోగారావు

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

పార్వతీపురంటౌన్: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మండ లంలోని బాగుడబ, జమదాల గ్రామ సచివాలయా ల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న సురక్ష క్యాంప్ ఆవశ్యకతను, అవసరాన్ని గురించి ప్రజలకు వివరించి ఈ మంచి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవడం చాలా సంతోషదాయకమన్నారు. కొత్తగా మం జూరైన 11రకాల సేవల ధ్రువీకరణ పత్రాలను ఆర్జీదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం వేదికల వద్ద ప్రజా దర్బారు నిర్వహించి స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి సైతం కృషి చేస్తామ న్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ఆశయం నెరవే రేలా వలంటీర్లు అంతా వారి పరిధిలో ఉన్న ప్రజల సమస్యలు ఇంకా ఏమైనా మిగిలి ఉంటే వాటిని గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని, సచివాలయం ఉద్యోగులు దగ్గరుండి చూసు కోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీ డీఓ, తహసీల్దార్, జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు, మండల అధికారులు మండల సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే 'జగనన్న సురక్ష'



సాలూరు : పట్టణంలో ధ్రువపత్రాలను అందజేస్తున్న చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ ప్రజాప్రతినిధులు, నాయకులు



మక్కువ: జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ శ్రీనివాసరావు

జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజల మేలు కోసం చేపట్టిందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకు వెళ్తున్నాయన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు అన్ని సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. – సాక్షి నెట్‌వర్క్

ఎంఈఓ పోస్టులు భర్తీపై మంత్రికి కృతజ్ఞతలు

పార్వతీపురం టౌన్: విద్యాశాఖలో 25 ఏళ్లుగా పెం డింగ్‌లో ఉన్న ఎంఈఓ పోస్టులు భర్తీ చేసినందుకు గానూ విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయ ణను మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలియజేసి నట్లు ఏపీ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యం కల్పించి కార్పొరేట్ స్కూల్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తయారు చేస్తున్నార న్నారు. అదేవిధంగా విద్యారంగంలో మెరుగైన పర్య వేక్షణకు మండలానికి ఇద్దరు ఎంఈఓలను నియ మించారన్నారు. ఎంఈఓ పోస్టుల భర్తీ విషయంలో ఎంతో చొరవ తీసుకున్న విద్యాశాఖ మంత్రిని విజయనగరంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేయ గా ఎంఈఓలు అందరూ విద్యారంగ అభివృద్ధికి కృ షి చేయాలని మంత్రి సూచించారన్నారు.



విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలుపుతున్న సామల సింహాచలం

దిశ యాప్ మహిళలకు ఆయుధం



ఎస్వీడీ ప్రభుత్వ కళాశాలలో దిశ యాప్ డౌన్‌లోడ్ డ్రైవ్‌లో పాల్గొన్న డీఎస్పీ ఎస్ఆర్‌హెచ్ హరిత

- డీఎస్పీ ఎస్ఆర్‌హెచ్ హరిత

పార్వతీపురం టౌన్: దిశ యాప్ మహిళలకు ఆయుధం లాంటిదని, దేశంలో ఎక్కడా లేని విధం గా రాష్ట్రం ప్రభుత్వం తెచ్చిన దిశ యాప్ మహిళల ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని దిశ డీఎస్పీ ఎస్ఆర్‌హెచ్ హరిత అన్నారు. ఈ మేరకు మంగళ వారం దిశయాప్ డౌన్‌లోడ్ ప్రత్యేక డ్రైవ్ సందర్భం గా పోలీస్ సిబ్బంది ఎస్వీడీ ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో నిర్వహించిన డౌన్‌లోడ్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థుల చేత యాప్‌ను డౌన్ లోడ్ చేయించారు. దిశ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లా డుతూ దిశ యాప్ ద్వారా కష్టాల్లో ఉన్న మహిళ లకు తక్షణ సాయం అందుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా లక్ష ఫోన్లలో యాప్‌ను డౌన్‌లోడ్ చేసే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో స్పందన బాగుందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

పార్వతీపురంటౌన్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఐఆర్‌పీ డబ్ల్యూఏ సంస్థ డైరెక్టర్ ఒ.ప్రకాష్ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిషేధిత పోస్టర్‌ను, ఎస్పీ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బాల్య వివాహాలు జరుగుతున్నట్లు ఎటువంటి సమాచారం ఉన్నా, దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయా లని కోరారు. జిల్లాలో బాల్య వివాహాలపై అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వివిధ గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచవలసి ఉంద న్నారు. జిల్లాలో గిరిజన గ్రామాల్లో బాల్య వివాహాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిం చాలని సూచించారు. కార్యక్రమంలో ఐఆర్‌పీడ బ్ల్యూఏ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

ప్రకృతి వ్యవసాయంలో ఏటీఎం విధానం



ఏటీఎం విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

పార్వతీపురంటౌన్: ప్రకృతి వ్యవసాయంలో ఏటీఎం (అదనపు ఆదాయం వచ్చే పంటల నమూనా) విధానం రైతులకు ఎంతో ఉపయో గపడుతుందని డీపీఎం షణ్ముఖ రాజు అన్నారు. ఈ మేరకు అడ్డాపుశీల గ్రామంలో రైతులకు ఏటీఎం మోడల్ పద్ధతిపై మంగళవారం అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు తన పొలంలో 365 రోజులు కూడా ఆదాయాన్ని పొందే విధంగా పంటలను విత్తుకునేలా శిక్షణ ఇస్తూ గ్రామంలో ప్రాక్టికల్‌గా విత్తే పద్ధతిపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ విధానం ద్వారా రైతులకు అధిక దిగుబడి వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఐటీడీఏ పీఓ ఆకస్మిక తనిఖీ

జియ్యమ్మవలస: మండలంలోని రావాడ రామ భద్రపురం గిరిజన సంక్షేమ బాలుర పాఠశా లను ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్ మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, పాఠశాల రికార్డులను పరిశీలించారు. జగనన్న విద్యాకా నుక కిట్లు అందరికీ అందాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రణాళి కతో చదువుకోవాలని, ఉన్నత విద్య అభ్యసిం చి, ఉద్యోగాలు సాధించాలని వారికి సూచిం చారు. విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయు లతో అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టి కాహారం అందించాలని హెచ్ఎం తిరుపతినా యుడుకు సూచించారు.

బాలికల ఆశ్రమ పాఠశాల సందర్శన

సీతంపేట: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను గిరిజన సంక్షేమశాఖ డీడీ కె.శ్రీనివాసరావు మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు ఇచ్చిన జేవీకే కిట్లు పరిశీలించారు. యూడైస్ వర్క్, డ్రాపౌట్ల వివరాలను హెచ్ఎం లిల్లీరాణిని అడిగితెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. బాగా చదువుకుని మంచి మార్కులతో పాస్‌కావాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచిం చారు. ఏటీడబ్ల్యూఓ మంగవేణి, హెచ్‌డబ్ల్యూఓ అమల తదితరులున్నారు.

నారాయణపురంలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

బలిజిపేట: స్థానిక పీహెచ్‌సీ పరిధిలో ఉన్న నారాయ ణపురం గ్రామంలో వైద్యాధికారిణి క్రాంతి కిర ణ్మయి మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ సేవలను అం దించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 72మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం జాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఇంటిం టి సర్వే చేశారు. అనుమానాస్పదంగా ఉండేవారికి వైద్య పరీక్షలు నిర్వహించి రానున్న కాలంలో అంటు వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేడినీటిని తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుం డా చూసుకోవాలని హితవు పలికారు. ఎటువంటి అంటువ్యాధులు సోకినా వెంటనే వైద్యశాఖను సం ప్రదించి తగు వైద్యసేవలు పొందాలని సూచిం చారు. కేంద్రం వద్దకు రాలేనివారికి ఇంటికి వెళ్లి వైద్య సేవలను అందించారు. కార్యక్రమంలో సీహె చ్ఓ ఎస్వీ రమణ, ఎంఎల్‌హెచ్‌పీ సుకన్య, కమల కుమారి, ఏఎస్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



గామంలో వైద్యసేవలు అందిస్తున్న వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి

గెడ్డలుప్పిలో జగనన్న సురక్ష క్యాంప్



గెడ్డలుప్పిలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్

సీతానగరం: జగనన్న సురక్ష క్యాంప్ ద్వారా కొత్తగా మంజూరు చేసిన ధ్రువీకరణ పత్రాలను వైఎస్సార్ సీపీ మండల నాయకుడు బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ బాబ్జీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొంగు చిట్టి రాజు లబ్ధిదారులకు మంగళవారం అందజే శారు. ఈ మేరకు గెడ్డ లుప్పి, గుచ్చిమి గ్రామ సచివాలయాలలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాలలో వారు పాల్గొని జగనన్న సురక్ష క్యాంప్ ద్వారా వచ్చిన మచి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహ సీల్దార్ ఎస్వీ రమణ, ఎంపీడీఓ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ చిట్టెమ్మ, ఎంఈఓలు సూరి దేముడు, మువ్వల వెంకటరమణ, సర్పంచులు అల్లు తిరు పతి నాయుడు, రెడ్డి అనిత, మర్రాపు శ్రీదేవి, కార్యద ర్శులు ధనలక్ష్మి, మోహన్, గౌతమి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, నాయకులు, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.